# క్రైం కౌంటర్

webisite:www.crimecounter.in ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం తెలుగు దిన పత్రిక

సంపుటి : 02 సంచిక : 130 ప్రకాశం, సోమవారం 09- 02 - 2026 పేజిలు : 4 వెల. 2 /-



రిపోర్టర్లు కావలెను

క్రైం కౌంటర్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో

- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్‌చార్జీలు
- నియోజక వర్గ ఇన్‌చార్జీలు

కావలెను.

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు

98497 07349


## కావలి వైకుంఠపురంలో వాటర్ పైప్‌లైన్ పనులకు శంకుస్థాపన ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి



**కావలి కంచర్ల మల్లికార్జున రావు క్రైం కౌంటర్ ప్రతినిధి,**పట్టణ ప్రజలకు మరింత మెరుగైన తాగునీటి సౌకర్యం అందించాలనే లక్ష్యంతో.. వైకుంఠపురంలో కీలకమైన వాటర్ పైప్‌లైన్ పనులకు శ్రీకారం చుట్టారు.కావలి వైకుంఠపురంలో ఎన్టీఆర్ విగ్రహం వద్ద31, 35, 36, 38 వార్డులకు సంబంధించిన వాటర్ పైప్‌లైన్ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి ఆదివారం శంకుస్థాపన చేసి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో అధికారులు, పార్టీ నాయకులు, వార్డు ఇంచార్జీలు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.ఎమ్మెల్యే కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించి పనులను వేగంగా పూర్తిచేసి ప్రజలకు త్వరితగతిన నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం అందించాలని అధికారులను ఆదేశించారు.

## అమ్మవారికి లక్ష గులాబీల పారాయణము



**క్రైమ్ కౌంటర్ ప్రతినిధి టి.నాగ బ్రహ్మాం కందుకూరు రూరల్,**పట్టణం లోని స్థానిక అయ్యప్ప స్వామి దేవస్థానం లో వెంచేసి ఉన్న కామాక్షి తాయి అమ్మవారికి లక్ష గులాబీ లతో లలిత సహస్ర నామ పారాయణ మహిళా భక్తుల చే నెత్రానందంగా ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమం లో పుష్ప దాతలుగా గంగవరపు నాగమణి కాకర్ల రమాదేవి పర్యవేక్షణలో మన్నేపల్లి విజయలక్ష్మి వెల్లటూరువిజయ లక్ష్మి జమ్మలమడక అనురాధ మాచవరం ప్రమీలరాణి గణపతిరాజు పద్మావతి రామచంద్రుని సుందరమ్మ ముదివర్తి హేమలత అనంతరాజు వీణా దేవి అన్నలూరు సీతారావమ్మ పాల్గొన్నారు.

## ఠాగూర్ గ్రంధాలయంలోఉచిత చదరంగం శిక్షణ



**ఒంగోలు క్రైం కౌంటర్ ప్రతినిధి,**ఠాగూర్ గ్రంధాలయంలో ఉచిత చదరంగం శిక్షణ కార్యక్రమాల నుఆదివారం ప్రారంభించారు.
ప్రతి ఆదివారం ఉదయశీ 10:00 నుంచి 12:00 వరకు కార్యక్రమాలు జరుగునున్నాయి.
మహాత్మా గాంధీ రోడ్డులోని ఠాగూర్ గ్రంథాలయం లో ప్రతి ఆదివారం నిర్వహించే చదవటం మాకిష్టం కార్యక్రమంలో భాగంగాఉచితముగా చదరంగం పై శిక్షణా తరగతులు
ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమం మందుల రాజీవ్ సెక్రటరీ టివి సి ఏ సౌజన్యంతో షేక్ ఖాసిం ఆర్బిటర్ విద్యార్థులకు ఉచితంగా చదరంగం నేర్పించుచున్నారు.
గ్రంథాలయాధికారి కే రమాదేవి మాట్లాడుతూ చదరంగం ఆట మాత్రమే కాదు మేధస్సును పెంచే విద్య అని చదరంగం నేర్చుకోవడం వలన పిల్లల్లో ఆలోచన శక్తి పెరుగుతుంది. పావులు కదలికలు, వ్యూహాలు గుర్తుంచుకోవడం వల్ల మెమరీ పెరుగుతుందనీ పేర్కొన్నారు.సమస్యలను పరిష్కరించే నైపుణ్యం పెరుగుతుందనీ ఆటలో వచ్చే సమస్యలకు
పరిష్కారం వెతకడం జీవితంలో ఉపయోగం పడుతుంది. ఓర్పు సహనం పెరుగుతుంది. క్రమశిక్షణ అలపడుతుంది. ఏకాగ్రత పెరుగుతుంది .ఒకే విషయంపై దృష్టి పెట్టడం అలవాటు అవుతుందనీ చెప్పారు.
ఇది పిల్లల వ్యక్తిత్వ వికాసానికి చాలా ముఖ్యం . కావున తల్లిదండ్రులు, స్కూల్ ఉపాధ్యాయులు మీ పిల్లలను పంపించి ఈ అవకాశాన్ని సద్వినియోగం పరుచుకోవలసినదిగా కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ స్కూల్స్ విద్యార్థులు తల్లిదండ్రులు గ్రంథాలయ సిబ్బంది .వై ధనలక్ష్మి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## 250 చీరాల పంపిణీ.. ఓగూరి బ్రదర్స్, నల్లబోతుల మహేష్

### ఘనంగా ఎమ్మెల్యే ఉగ్ర జన్మదిన వేడుకలు



**పామూరు , ఫిబ్రవరి 8, క్రైం కౌంటర్** మండల కేంద్రమైన పామూరులోని అంకాలమ్మ వీధి లో ప్రకాశం జిల్లా టిడిపి అధ్యక్షులు కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి 53వ జన్మదిన వేడుకలు ఓగురి నరసింహారావు, నల్లబోతుల మహేష్,ఓగురి ఏడుకొండలు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఏం సి చైర్మన్ యారవ శ్రీనివాసులు హాజరయ్యారు. అనంతరం కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించి మహిళలకు చీరాల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల ఉపాధ్యక్షులు అంచురి వెంకటరెడ్డి , అమీర్ బాబు, ఇర్రి కోటిరెడ్డి వరికుటి చిరంజీవి, పిడుగు శీను, వాయినేని రాఘవ, నల్లబోతుల మహేష్ ,టిడిపి నాయకులు మాలపాటి వెంకటేశ్వర రెడ్డి, చిన్న హజరత్, గుత్తి రాజా, సోమిశెట్టి నారాయణ, దర్శి సుబ్రహ్మణ్యం, మొగులూరు మధు , కొణిజేటి రమణయ్య, కె.వి.ఆర్, మైనార్టీ నాయకులు కావేరి రసూల్, కాజా రహమతుల్లా, పులి నాయబా, ఓగురి నరసింహారావు బ్రదర్స్, టిడిపి నాయకులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మహా మహిమాన్వితం చాలీసా పారాయణం




**– ఒంగోలు క్రైశీ కౌంటర్ ప్రతినిధి,**ప్రబోధకులు పవిత్ర చైతన్య తులసీ దాసు రచించిన హనుమాన్ చాలీసా చాలా ప్రభావితం మహిమాన్వితం అయినదని భక్తుల పాలిట కల్ప తరువు వంటిదని శని దోషాలను సైతం నివారించ గలిగే శక్తి హనుమాన్ చాలీసా పారాయణకు ఉన్నదని చిన్మయ మిషన్ ప్రబోధకులు పవిత్ర చైతన్య పేర్కొన్నారు.
ఆదివారం ఒంగోలులోని కుర్తాళం శ్రీ సిద్ధేశ్వరీ పీఠ పాలిత
శ్రీ గిరి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం.. చిన్మయ మిషన్ సంయుక్త నిర్వహణలో శ్రీగిరి గో క్షేత్ర భవన్ లో ఏర్పాటైన శ్రీగిరి బాలవిహార్ శిక్షణా తరగతులలో పవిత్ర చైతన్య పాల్గొని విద్యార్థులకు నిత్య జీవితంలో ఉపకరించే కొన్ని విషయాల గురించి తెలియ చెప్పారు.
ప్రతి ఒక్కరూ హనుమాన్ చాలీసాను తప్పక నేర్చుకోవాలని ఆంజనేయ స్వామి వారి అనుగ్రహానికి పాత్రులు కావాలని కోరారు, అంత్యాక్షరి పోటీలో విద్యార్థులు ఉత్సాహంతో పాల్గొన్నారు,
శ్రీగిరి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు
ఝాన్సీ రాణి బాల విహార్ శిక్షణా తరగతులను పర్యవేక్షించారు. విద్యార్థులకు శ్రీవారి ప్రసాదాలను అందజేశారు.

## రూ.31,53,000 పలికిన తలనీలాల వేలం పాట

**వేలం పాటలతో గతేడాది కంటే రూ.18 లక్షలు అధిక ఆదాయం**

**ఐస్‌క్రీం, హోటల్ నిర్వహణకు త్వరలో వేలం పాట**

**దేవదాయ ధర్మాదాయ శాఖ కార్యనిర్వహణాధికారి మల్లవరపు నాగయ్య**



**క్రైమ్ కౌంటర్ న్యూస్..మార్కాపురం జిల్లా....** శ్రీ నెమలిగుండ్ల రంగనాయక స్వామి వారి దేవస్థానానికి సంబంధించి తలనీలాలు వేలం పాట రూ.31,53,000 పలికినట్లు దేవదాయ ధర్మాదాయ శాఖ కార్యనిర్వహణాధికారి మల్లవరపు నాగయ్య తెలిపారు. దేవాలయంలో భక్తులు సమర్పించిన తలనీలాలు పోగు చేసుకునే హక్కు కోసం ఆలయ ప్రాంగణంలో శనివారం బహిరంగవేలం పాట నిర్వహించారు. అలాగే కొబ్బరికాయలు, లడ్డూ, అమ్ముకొనుటకు హక్కు, పచ్చికొబ్బరి చిప్పల సేకరణ హక్కులకు వేలం పాటలు పూర్తయ్యాయి. ఈ వేలం పాటల ద్వారా గతేడాది కంటే రూ.18 లక్షల అధిక ఆదాయం రానున్నట్లు ఈవో నాగయ్య తెలిపారు. మిగిలిపోయిన ఐస్‌క్రీం, హోటల్ నిర్వహణకు త్వరలో వేలం పాటలు నిర్వహిస్తామని ఆయన తెలిపారు. పాలక మండలి ఛైర్మన్ సిద్ధం నరసింహులు, ధర్మకర్తలు పాల్గొన్నారు....

## గ్రామ ప్రజలు సుభిక్షంగా,సంతోషంగా ఉండాలి..

## అంచూరి వెంకటరెడ్డి (పామూరు మండల టిడిపి ఉపాధ్యక్షుడు)

### ఘనంగా పోలేరమ్మ వార్షికోత్సవం







**పామూరు, ఫిబ్రవరి 8, క్రైం కౌంటర్** పామూరు మండలం,గోపాలపురం ప్రజలు సుఖ సంతోషాలతో, పాడిపంటలతో, ఆయురారోగ్యాలతో సుభిక్షంగా ఉండాలని పామూరు మండలంలోని గోపాలపురం పోలేరమ్మ ప్రథమ వార్షికోత్సవ సందర్భంగా పోలేరమ్మ తల్లికి ప్రజలు సుభిక్షంగా ఉ ండాలని గోపాలపురం పెద్దకాపు ,పామూరు మండల టిడిపి ఉప అధ్యక్షుడు అంచూరి వెంకటరెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి కోరారు. ఆదివారం గోపాలపురం గ్రామ పెదకాపు అంచూరి తిరుపతిరెడ్డి కుమారుడు అంచూరి వెంకట్ రెడ్డి ధర్మపత్ని ప్రేమ గీత ల ఆధ్వర్యంలో కనకతప్పట్లు తో రంగ రంగ వైభవంగా అమ్మవారికి పొంగలను సమర్పించి ముక్కు తీర్చుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ ఏడాది సమృద్ధికి వర్షపాతాలు కురుస్తూ తాడిపంటలతో గ్రామ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు ఈ కార్యక్రమంలో పామూరు మాజీ సర్పంచ్ కావిటి సుబ్బయ్య, ఓగురి నరసింహారావు, మాలపాటి వెంకటేశ్వర్లు, గంధం హరిబాబు, గంధం సీనయ్య, గంధం రాము, తదితరులు పాల్గొన్నారు.





**క్రైమ్ కౌంటర్ న్యూస్....మార్కాపురం జిల్లా....**
మార్కాపురం మానవతా స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో 08- 02- 26 తేదీ ఆదివారం అనగా ఈరోజు తర్లుపాడు మండలం మీర్జా పేట గ్రామములో ఉచిత మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమం ఉద్దేశించి అధ్యక్షుడు గుంటక సుబ్బారెడ్డి మాట్లాడుతూ మన ఆరోగ్యం మన సంపద చిన్న సమస్యల నిర్లక్ష్యం చేస్తే అతిపెద్ద రోగంగా మారుతుంది అందుకే ప్రతి ఒక్కరూ మంచి వైద్య సేవలు అందాలనే ఉద్దేశంతో ఈరోజు మెడికల్ క్యాంపు ఏర్పాటు లో భాగంగా చిన్న పేద ధనిక బేధం లేకుండా పిల్లల్నించి వృద్ధుల వరకు అందరికీ ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందించడం జరిగింది మానవత సేవా సంస్థ యొక్క లక్ష్యం అందరూ ఆరోగ్యంగా బాగుంటేనే కుటుంబం సంతోషంగా ఉంటుంది గ్రామం కూడా ముందుకు సాగుతుంది అనే ఉద్దేశంతోటి ఈ ఉచిత మెడికల్ క్యాంపు ఏర్పాట్లు చేస్తున్నము ఈ కార్యక్రమానికి వచ్చినటువంటి డాక్టర్లకు అలాగే ఈరోజు ఈ యొక్క వైద్య శిబిరానికి పూర్తిగా ఉచితంగా మందుల అందించినటువంటి ప్రకాష్ ఎలక్ట్రికల్స్ ప్రకాష్ ,కి భోజనాలు ఏర్పాటు చేసినటువంటి సత్యంహాస్పిటల్ మెడికల్ షాప్ కంచర్ల చెన్న కృష్ణ గారికి అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నము ఈ కార్యక్రమానికి అధ్యక్షులు గుంటక సుబ్బారెడ్డి, కార్యదర్శి అన్నా రాము, గుంటక వజాక్షి చెన్నారెడ్డి ,గంగిశెట్టి కిరణ్, అనుముల రామాంజనేయులు ,ఆమంచి చంద్రశేఖర్, తడికముల శివప్రసాద్, తన్నీరు వెంకటరమణ ,యూట్యూబ్ ఛానల్ నాగరాజు, శంకర్ ,మల్లేశ్వరి ,రేణుక ,మరియు మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ కమిటీ సభ్యులు గ్రామస్తులు మా యొక్క మిత్రుడు మీర్జేపేట గ్రామం సెక్రటరీ అయినటువంటి కాలంగి శ్రీనివాసులు పాల్గొన్నారు ఈ క్యాంపుకు వచ్చిన స్పెషలిస్ట్ డాక్టర్లు



**క్రైమ్ కౌంటర్ న్యూస్...**చెన్నైలో వైయస్ సునీల్ రెడ్డి వైయస్ జగన్ పెదనాన్న వైయస్ జార్జిరెడ్డి కుమారుడు) కుమారుడి వివాహ వేడుకకు హాజరైన వైయస్ జగన్ కుటుంబ సభ్యులు...
ఈ వేడుకలో వైయస్ జగన్ ని కలిసి, ఆత్మీయంగా పలకరించిన ౯ఎఖ పార్టీ అధ్యక్షులు విజయ్...

# ‘ఉపాధి’ పనుల స్పీడ్‌కు బ్రేకులు

**బిల్లుల అప్‌లోడ్‌కు కేంద్ర పోర్టల్‌లో అడ్డంకులు**
**మినీ గోకులాలను అనుమతించని ఎన్‌ఐసీ పోర్టల్**
**ఒక్కో పంచాయతీలో 20 ఆన్‌గోయింగ్ పనులకే అనుమతి**
**మార్చిలోపు పనుల పూర్తికి కసరత్తు**



**క్రైం కౌంటర్ న్యూస్ , ఫిబ్రవరి 08** మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో సిమెంట్‌రోడ్లు తదితర మెటీరియల్ పనులు చేపట్టిన వారికి బిల్లులు అప్‌లోడ్ చేసేందుకు కేంద్ర ప్రభుత్వానికి చెందిన ఎన్‌ఐసీ పోర్టల్ బ్రేకులు వేస్తోంది. ఈ పథకం మార్చి నెలాఖరుకు పూర్తవుతుండటంతో మంజూరైన పనులన్నీ ఆ లోపు చేయాలని అధికారులు కసరత్తు ప్రారంభించారు. ఉపాధి మెటీరియల్ నిధులతో రాష్ట్రంలో చేపట్టిన సిమెంట్‌రోడ్లు, తారురోడ్లు, మినీగోకులాలు పూర్తి చేయాలని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ అధికారులు డ్రైవ్ చేపట్టారు. కమిషనర్‌తో పాటు ఉన్నతాధికారులందరూ రాష్ట్రవ్యాప్తంగా పర్యటించి పనులను వేగవంతం చేశారు. అయితే ఈ పథకానికి సంబంధించిన లావాదేవీలన్నీ ఎన్‌ఐసీ పోర్టల్ ద్వారా జరుగుతున్నాయి. ఈ పోర్టల్‌లో ఎలాంటి సాఫ్ట్‌వేర్ సమస్యలొచ్చినా పనులకు బ్రేకులకు పడుతున్నాయి. కేంద్ర ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే ఆఖరులో పనుల వేగం తగ్గించేందుకు సాఫ్ట్‌వేర్‌లో పలు రకాలు అడ్డంకులు సృష్టిస్తోందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఒక్కో గ్రామ పంచాయతీలో నడుస్తున్న(ఆన్‌గోయింగ్) పనుల సంఖ్య 20కి మించి ఉండరాదని నిబంధనలు పెట్టింది. దీంతో మెజారిటీ పంచాయతీల్లో కొత్త పనులను ఆన్‌గోయింగ్ వర్క్స్ కిందకు చేర్చుకోలేని పరిసితి ఏర్పడింది. జిల్లాల్లో కలెక్టర్లు మంజూరుచేసిన పనులు సర్పంచులు, వెండర్లు త్వరితగతిన పూర్తి చేసినప్పటికీ వెంటనే బిల్లులు అప్‌లోడ్ చేసుకోలేని పరిస్థితి ఏర్పడింది. దీంతో చెల్లింపులు పొందడంలో వెనకబడతామన్న ఆందోళన పెరిగింది. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 34వేల మినీ గోకులాలు మంజూరుచేసి 20 వేలకు పైగా పనులు కూడా ప్రారంభించారు. అయితే, వాటి బిల్లులు అప్‌లోడ్ చేయడంలో సిబ్బందికి పోర్టల్ సహకరించడం లేదు.పలు రకాల ఆటంకాలు...
ఎన్‌ఐసీ పోర్టల్‌లో పలు రకాల ఆటంకాలు ఏర్పడ్డాయి. పథకం ముగింపు సమయంలో రాష్ట్రాల్లో అడ్డగోలుగా బిల్లులు అప్‌లోడ్ చేస్తారేమోనన్న యోచనతో కేంద్రం వెబ్‌సైట్ ద్వారా నియంత్రణ ప్రక్రియ చేపట్టింది. దీంతో గ్రామ పంచాయతీల్లో ఉన్న ఆన్‌గోయింగ్ పనుల సంఖ్యను పోర్టల్ 20కి నియంత్రించింది. అంటే ఆన్‌గోయింగ్ కింద 20 లేదా అంతకంటే తక్కువ సంఖ్యలో మాత్రమే పనులు ఉండాలి. అంతకంటే ఎక్కువ పనులను అనుమతించదు. కొత్త పనులు ఇందులో చేర్చాలంటే ఉన్న పనులను తొలగించాల్సి వస్తోంది. కొన్ని పెద్ద పంచాయతీల్లో అధిక సంఖ్యలో పనులు ప్రారంభమైనందున కొత్త పనులు ఆన్‌గోయింగ్ కిందకు తెచ్చే పరిస్థితి లేదు. పోనీ ఈ పనుల జాబితాను తొలగించాలంటే వాటిలో కనీసం 30 శాతం పూర్తి చేసి ఉండాలి. లేకుంటే పోర్టల్ నుంచి తొలగించేందుకు అనుమతించడం లేదు. గ్రామాల్లో సిమెంట్‌రోడ్లు, మినీగోకులాల పనులు పల్లెపండుగ-2 కింద ప్రారంభమయ్యాయి. ఎక్కువ సంఖ్యలో మినీగోకులాలు ఉండటంతో ఈ పనులన్నీ ఆన్‌గోయింగ్ కిందకు పోర్టల్ అనుమతించడం లేదు. దీంతో రైతులు ఆందోళన చెందుతున్నారు.
కేంద్రంతో అధికారుల సంప్రదింపులు..
ఈ సమస్యలపై కేంద్ర గ్రామీణాభివృద్ధిశాఖ అధికారులతో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ అధికారులు సంప్రదిస్తూనే ఉన్నారు. 20 పనుల జాబితాలో రైతుల, ఉద్యానవన పంటల, హౌసింగ్‌కు సంబంధించిన పనులను పరిగణనలోకి తీసుకోవడం లేదు. ఈ తరహా పనులు ఎన్ని ఉన్నా... 20 పనుల లిమిట్ అనే అంశం కిందకు రాదు. అయితే మినీ గోకులాలను మాత్రం ఆ తరహా జాబితాలో చేర్చకపోవడంతో రాష్ట్రంలో పెద్ద సమస్యగా మారింది. పనులు పూర్తిచేసి బిల్లులు చేసుకోలేక రైతులు ఆందోళన చెందుతున్నారు. మినీ గోకులాలను పోర్టల్‌లో అనుమతించకపోవడంతో తాము నష్టపోతామన్న ఆందోళన రైతుల్లో ఏర్పడింది. ఉన్నతాధికారులు సత్వరమే కేంద్ర అధికారులతో మాట్లాడి బిల్లులు అప్‌లోడ్ అయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## ఉగ్ర నరసింహారెడ్డి పుట్టినరోజు సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన.. ఆకుపాటి వెంకటేష్



**పామూరు, ఫిబ్రవరి 8, క్రైం కౌంటర్** ప్రకాశం జిల్లా పార్లమెంట్ సభ్యులు, కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పుట్టినరోజు సందర్భంగా వల్లూరమ్మ తల్లి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో ఆధ్యాత్మిక వాతావరణం ఈ కార్యక్రమాన్ని ప్రకాశం జిల్లా ఎంపీటీసీల సంఘం అధ్యక్షులు ఆకుపాటి వెంకటేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించి ఎమ్మెల్యేకు దీర్ఘాయుష్షు, ఆరోగ్యం, ప్రజాసేవలో మరింత విజయాలు కలగాలని దేవిని ప్రార్థించారు.నియోజకవర్గ అభివృద్ధికి ఆకాంక్ష ఈ సందర్భంగా ఆకుపాటి వెంకటేష్ మాట్లాడుతూ, డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ప్రజల కోసం నిరంతరం కృషి చేస్తున్న నాయకుడని పేర్కొన్నారు. నియోజకవర్గ అభివృద్ధి మరింత వేగంగా కొనసాగాలని, ప్రజల ఆశీర్వాదాలతో ఆయన మరిన్ని ఉన్నత స్థాయిలకు చేరుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని పూజా కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించారు. ఆలయం పరిసరాల్లో భక్తిశ్రద్ధలతో కూడిన వాతావరణం నెలకొంది.

## తల్లిదండ్రులను కాదని పెళ్లి చేసుకున్న ప్రతి ఒక్కరికీ నా జీవితం ఓ గుణపాఠం



**క్రైం కౌంటర్ న్యూస్ , ఫిబ్రవరి 08** తిరుపతి జిల్లా పుత్తూరులో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. ఆర్థిక సమస్యల కారణంగా ఓ తల్లి తన ఇద్దరు పిల్లలకు ఉరివేసి.. తానూ బలవన్మరణానికి పాల్పడింది. పుత్తూరులోని కృష్ణానగర్‌లో శనివారం జరిగిన ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది. అయితే చనిపోవటానికి ముందు మహిళ రాసిన లేఖ.. తానెందుకు అంత కఠిన నిర్ణయానికి పాల్పడాల్సి వచ్చిందో తెలియజేస్తోంది. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాల్లోకి వెళ్తే.. పోలీసులు, స్థానికులు వెల్లడించిన వివరాల ప్రకారం.పుత్తూరు మండలంలోని నేషనూరుకు చెందిన కన్నెప్పరెడ్డి అనే వ్యక్తికి పద్మ అనే కుమార్తె. పద్మ, తొరూరు పంచాయతీకి చెందిన శివశంకర్ పుత్తూరులో డిగ్రీ చదివారు. డిగ్రీ చదువుకునే రోజులలో వీరి మధ్య స్నేహం ఉండేది. ఈ స్నేహం కాస్తా ప్రేమగా మారింది. దీంతో పెళ్లి చేసుకోవాలని నిర్ణయించుకున్నారు. అయితే పద్మ తల్లిదండ్రులు అందుకు ఒప్పుకోలేదు. శివశంకర్ వేరే కులానికి చెందిన వాడు కావటంతో పాటుగా.. ఏ పనీ చేయకుండా జులాయిగా ఉండటంతో పద్మను ఇచ్చి పెళ్లి చేసేందుకు ఆమె తల్లిదండ్రులు అంగీకరించలేదు. అయితే పెద్దలను ఎదిరించి మరీ 2019లో పద్మ, శివశంకర్ పెళ్లి చేసుకున్నారు.
ఈ దంపతులకు తేజ శ్రీ (6), లాస్య (5) అనే ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. వీరిద్దరూ పుత్తూరులోని ఓ ప్రైవేట్ స్కూలులో చదువుతున్నారు. అయితే శివశంకర్ పనిచేయకుండా జులాయిగా తిరుగుతున్నట్లు తెలిసింది. దీంతో పిల్లల పాఠశాల ఫీజులకు, ఇంటి ఖర్చులకు కూడా పద్మ ఇబ్బందులు పడినట్లు సమాచారం. దీనిపై ఇటీవల పెద్దమనుషులు శివశంకర్‌ను మందలిస్తే.. తనకు శ్రీసిటీలో ఉద్యోగం వచ్చిందని.. ఇకపై మంచిగా చూసుకుంటానని చెప్పినట్లు తెలిసింది. అయితే డ్వాక్రా సంఘంలో సభ్యురాలుగా ఉన్న పద్మ.. అప్పు కూడా తీసుకున్నారు. ఆ అప్పు చెల్లించాల్సి ఉంది. ఈ క్రమంలోనే శనివారం రోజున బయటకు వెళ్లిన శివశంకర్‌కు ఫోన్ చేసిన పద్మ.. డ్వాక్రా డబ్బులు గురించి అడిగినట్లు తెలిసింది. శివశంకర్ చెల్లించలేదని చెప్పటంతో మనస్తాపం చెందిన పద్మ.. పిల్లలకు ఉరేసి, తానూ ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుంది.శనివారం సాయంత్రం బయటి నుంచి ఇంటికొచ్చిన శివశంకర్.. తలుపులు ఎంతకీ తీయకపోవడంతో మామ అయిన కన్నెప్పరెడ్డికి ఫోన్ చేశాడు. ఆ తర్వాత ఇద్దరూ కలిసి తలుపులు పగలగొట్టి చూస్తే.. పద్మ, ఇద్దరు పిల్లలూ ఉరి వేసుకుని కనిపించారు. స్థానికుల సమాచారంతో ఘటనాస్థలికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. శివశంకర్‌ను అదుపులోకి తీసుకున్నారు. నేను చనిపోయాక మరో పెళ్లి చేసుకుంటావ్.. ఈసారైనా లైఫ్‌లో సెటిలయ్యాక చేసుకో..
మరోవైపు ఆత్మహత్యకు ముందు తానెందుకు ఆత్మహత్య చేసుకుంటున్నదీ పద్మ ఓ లేఖ రాసింది. ఈ లేఖను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. లేఖలో..
‘తల్లిదండ్రులను కాదని, వారి మాట వినకుండా పెళ్లి చేసుకున్న ప్రతి ఒక్కరికి నా జీవితం ఓ గుణపాఠం. ఒక అమ్మాయి ఏ లక్షణాలు అయితే తన భర్తకు ఉండకూడదని అనుకుంటుందో.. అలాంటి లక్షణాలు అన్నీ నా భర్తలో ఉన్నాయి. ఇలా జరుగుతుందని నేను కలలో కూడా అనుకోలేదు. శివశంకర్.. నిన్ను లవ్ మ్యారేజీ చేసుకున్న పాపానికి ఎన్ని కష్టాలు పడ్డానో నాకు తెలుసు. నా కడుపున పుట్టినందుకు పిల్లలూ ఆ కష్టాన్ని అనుభవిస్తున్నారు. ఊరంతా అప్పులు చేసి, తీర్చలేనంటే నేనేం చేయాలి. అందుకే ఇక ఉంటా.. నేను చనిపోతే ఇంకో పెళ్లి చేసుకుంటావ్, కనీసం ఈ సారైనా లైఫ్‌లో సెటిల్ అయ్యాక పెళ్లి చేసుకో’ అంటూ పద్మ లేఖ రాసింది. ఆ తర్వాత ఇద్దరు పిల్లలకు ఉరివేసి, తానూ ఆత్మహత్య చేసుకుంది.

## ఉద్యోగుల సంక్షేమమే శ్వాస


**వారి ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తాం**
**ఏపీ ఎన్జీవో రాష్ట్ర నూతన అధ్యక్షుడు విద్యాసాగర్**
**ప్రధాన కార్యదర్శిగా డీవీ రమణ ప్రమాణం**



విజయవాడ (గాంధీనగర్), ఫిబ్రవరి 8: ఉద్యోగుల సంక్షేమమే తన శ్వాస అని ఏపీ ఎన్జీవో రాష్ట్ర నూతన అధ్యక్షుడు అలపర్తి విద్యాసాగర్ అన్నారు. ఉద్యోగులు తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునేందుకు నిబద్ధతతో పని చేస్తామని హామీ ఇచ్చారు. ఏపీ ఎన్జీవో రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా విద్యాసాగర్, డీవీ రమణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. తొలుత విజయవాడ పాత బస్టాండ్ నుంచి వందలాది మంది ఉద్యోగులతో భారీ ర్యాలీగా వచ్చి గాంధీనగర్‌లోని ఎన్జీవో హోంలో ఆదివారం నామినేషన్ దాఖలు చేశారు. ఇతరులెవరూ నామినేషన్లు దాఖలు చేయకపోవడంతో విద్యాసాగర్ ప్యానల్ ఏకగ్రీవమైనట్టు ఎన్నికల అధికారి పురుషోత్తం నాయుడు ప్రకటించారు. అనంతరం స్థానిక జింఖాన గ్రౌండ్స్‌లో నూతన కార్యవర్గం ప్రమాణస్వీకారం చేశారు. ఈ సందర్భంగా విద్యాసాగర్ మాట్లాడుతూ, 75ఏళ్లుగా ప్రభుత్వ ఉద్యోగులకు చట్టబద్ధంగా రావాల్సిన హక్కుల సాధనలో ఎన్జీవో అనుసరిస్తున్న విధానాలతోనే సంఘం ఇప్పటికీ బలంగా పని చేస్తోందని తెలిపారు. ఉద్యోగుల ఆకాంక్షలకు అనుగుణంగా కార్యవర్గం పని చేస్తుందన్నారు. యువ నాయకత్వాన్ని ప్రోత్సహిస్తున్నట్టు చెప్పారు. ఉద్యోగుల కీలక సమస్యల పరిష్కారమే తమ లక్ష్యమని ప్రకటించారు. ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్లు, ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో వెనకడుగు వేసేది లేదని, అవసరమైతే పోరాటాలకు సిద్ధపడే ఏకైక సంఘం ఎన్జీవో సంఘం మాత్రమేనని విద్యాసాగర్ స్పష్టం చేశారు. ప్రధాన కార్యదర్శి డీవీ రమణ మాట్లాడుతూ వైద్య ఆరోగ్యశాఖలో ఎన్నో ఏళ్లుగా అపరిష్కృతంగా ఉన్న ప్రధాన సమస్యలను గత రెండేళ్లలో ఉద్యోగులు ఆశించిన స్థాయిలో పరిష్కరించామని చెప్పారు. రాష్ట్ర అధ్యక్షుడి పనితీరును ఆదర్శంగా తీసుకుని ముందుకు వెళ్లాలని జిల్లాస్థాయి నేతలకు సూచించారు. అసోసియేట్ ప్రెసిడెంట్‌గా వి.దస్తగిరి రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీగా జగదీశ్వరరావు, కోశాధికారిగా భారతీ ప్రసాద్, పలువురు ఉపాధ్యక్షులుగా ప్రమాణస్వీకారం చేశారు. నూతన కార్యవర్గాన్ని సంఘ పూర్వ నేతలు తదితరులు అభినందిం చారు. ఈ కార్యక్రమంలో భారీసంఖ్యలో ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఒకే కుటుంబంలో ఇద్దరికీ గ్రూప్--2 విజయం

**అక్క-తమ్ముడు కొలువులు... వల్లూరమ్మ ఆలయంలో ముక్కుబడి, సన్మానం**



**పామూరు,ఫిబ్రవరి 8, క్రైం కౌంటర్** ప్రకాశం జిల్లాలో విధులు నిర్వహిస్తున్న ఇంటెలిజెన్స్ ఎస్ఐ శిరసాల వెంకటేశ్వర్లు కుటుంబానికి గర్వకారణంగా నిలిచే ఘటన చోటుచేసుకుంది. ఇటీవల విడుదలైన గ్రూప్-2 పరీక్ష ఫలితాల్లో ఆయన కుమార్తె రమ్య శ్రీ డిప్యూటీ తహసిల్దార్‌గా, కుమారుడు సాయి సూర్య ఎక్సైజ్ ఎస్ఐగా ఎంపికయ్యారు.వల్లూరమ్మ ఆలయంలో ప్రత్యేక కార్యక్రమం ఇరువురు ప్రభుత్వ ఉద్యోగాల్లో కొలువు దిరిన సందర్భంగా వల్లూరమ్మ తల్లి దేవస్థానంలో ముక్కుబడి, సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక ప్రజాప్రతినిధులు, శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ఆకుపాటి వెంకటేష్ పాల్గొని రమ్య శ్రీ, సాయి సూర్యలను శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. కష్టపడి చదివి ప్రభుత్వ సేవల్లోకి వచ్చిన యువతే సమాజానికి ఆదర్శమని ఆయన పేర్కొన్నారు.
ఒకే కుటుంబానికి చెందిన అక్క-తమ్ముడు గ్రూప్-2 పరీక్షలో విజయం సాధించి కీలక బాధ్యతలు చేపట్టడం జిల్లా వ్యాప్తంగా ప్రశంసలు పొందింది. ఈ విజయం అనేక మంది యువతకు స్ఫూర్తిగా నిలుస్తుందని పలువురు అభిప్రాయపడ్డారు.

## వైభవంగా శివపార్వతుల కళ్యాణం





**క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు ,**శ్రీ స్కందపురి సోమేశ్వరాలయంలో ఘట్టాభిషేకంలో భాగంగా ఆలయ అర్చకులు ఆదివారం ఉదయం గణపతి పూజ, మహన్యాస పూర్వక రుద్రాభిషేకం, పార్వతి అమ్మవారికి లక్ష కుంకుమ పూజ, నిర్వహించారు. సాయంత్రం ఆలయ ఆవరణలో ఉన్న మండపంలో శివపార్వతుల కళ్యాణం కన్నుల పండుగగా ఆదివారం జరిగింది.పిడికిటి వెంకటేశ్వర్లు,కొత్త వెంకటేశ్వర్లు, కొత్తూరి మస్తానయ్య,పేటేటి కృష్ణ,అలవల మాధవ, కొత్తూరి మస్తానయ్య వీరి దంపతులు కళ్యాణంలో ఉభయ దాతలుగా వ్యవహరించారు. ఆలయ ప్రాంగణం శివనామస్మరణతో మార్మోగింది. కళ్యాణం కార్యక్రమంలో శ్రీ సరస్వతి నిలయం నటరాజ నాట్య మండలి వారు కోలాట నిత్యాన్ని ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం తీర్థ ప్రసాద వినియోగం జరిగింది.

## అమరావతిలో ఏఐ యూనివర్సిటీ

**క్రైం కౌంటర్ న్యూస్ , ఫిబ్రవరి 08** మంగళగిరి(గుంటూరు), ఫిబ్రవరి 8 రాజధాని అమరావతిలో మరో ప్రతిష్ఠాత్మక విశ్వవిద్యాలయం కొలువుదీరబోతోంది. కృత్రిమ మేధ(ఏఐ) యూనివర్సిటీ ఏర్పాటుకు ఆమోదం తెలుపుతూ రాష్ట్ర ఐటీ, ఎలక్ష?ట్రనిక్స్ శాఖ తాజాగా జీవో జారీ చేసింది. ఏఐ ఎకో సిస్టమ్, మౌలిక సదుపాయాల కల్పన, శిక్షణ కేంద్రాల ఏర్పాటుకు వీలుగా కంపెనీల చట్టం 2013 సెక్షన్-8 కింద 'లాభాపేక్ష లేని' కంపెనీగా జీవోలో పేర్కొన్నారు. ఏఐ లివింగ్ ల్యాబ్స్ పేరుతో రాజధానిలో యూనివర్సిటీ ఏర్పాటు చేయడానికి అంతర్జాతీయ సంస్థ ఎన్‌విడియా(ఎన్‌వీఐడీఐఏ) కార్పొరేషన్‌తో ఐటీ శాఖ ఒప్పందం కుదుర్చుకుంది. తక్షణమే కార్యకలాపాలు ప్రారంభించేందుకు వీలుగా మెమొరాండమ్ ఆఫ్ అసోసియేషన్, ఆర్టికల్ ఆఫ్ అసోసియేషన్ ను జారీచేసింది. ఈనెల 19 నుంచి వర్సిటీ కార్యకలాపాలు ప్రారంభిస్తుందని సమాచారం. ఈ విశ్వవిద్యాలయం ప్రధాన కార్యాలయం అమరావతిలో ఉంటుందని, రాష్ట్రవ్యాప్తంగా కార్యకలాపాలు నిర్వహిస్తుందని జీవోలో పేర్కొన్నారు. వ్యవసాయం, ఆరోగ్య సంరక్షణ, తయారీ, ఫిన్‌టెక్, డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ వంటి ప్రాధాన్య రంగాల్లో ఏఐ వినియోగ మార్గాలను రూపొందించి అమలు చేస్తుందని ప్రభుత్వం తెలిపింది.

## ఒక్క అవకాశం ఇవ్వండి.. పవన్ కళ్యాణ్‌కు అరవ శ్రీధర్ బాధితురాలు విజ్ఞప్తి





**క్రైం కౌంటర్ న్యూస్ , ఫిబ్రవరి 08** ఏపీ రాజకీయాల్లో, జనసేన పార్టీలో ఎమ్మెల్యే అరవ శ్రీధర్ వ్యవహారం పెను సంచలనం సృష్టిస్తున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే ఈ ఘటనపై విచారణ జరిపేందుకు త్రిసభ్య కమిటీ ఏర్పాటు చేసిన జనసేన పార్టీ.. అరవ శ్రీధర్ నుంచి వివరాలు సేకరించింది. తన వద్ద ఉన్న ఆధారాలు కమిటీకి ఇచ్చానని.. అన్ని విషయాలు కూడా వెల్లడించానని.. కమిటీ విచారణ తర్వాత రైల్వే కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ మీడియాకు వెల్లడించారు. అయితే ఈ వ్యవహారం వెలుగులోకి వచ్చినప్పటి నుంచి మీడియా సమావేశాలు నిర్వహించి అరవ శ్రీధర్‌పై సంచలన ఆరోపణలు చేస్తున్న బాధిత మహిళ.. సోషల్ మీడియా వేదికగా కూడా కొన్ని వీడియోలను విడుదల చేస్తోంది. ఇందులో భాగంగానే తాజాగా జనసేన పార్టీ అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌ను ఉద్దేశించి ఒక వీడియోను రిలీజ్ చేసింది.
తనకు అపాయింట్‌మెంట్ ఇవ్వాలని పవన్ కళ్యాణ్‌ను బాధిత మహిళ ఆ వీడియోలో కోరింది. తనకు జరిగిన అన్యాయాన్ని పవన్ కళ్యాణ్‌ను కలిసి వివరించాలని భావిస్తున్నానని.. ఆయనే తనకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేసింది. ఎవరు పడితే వాళ్లతో మాటలు పడాల్సిన దౌర్భాగ్యం తనకు పట్టలేదని.. ఒక్కసారి పవన్ కళ్యాణ్‌ను కలిసే అవకాశం తనకు ఇస్తే.. అసలు మొత్తం ఏం జరిగింది అనేది పూర్తిగా వివరిస్తానని ఆ వీడియోలో తెలిపింది.
అంతేకాకుండా అరవ శ్రీధర్.. ఒక ఎమ్మెల్యే కాకున్నా.. ప్రభుత్వ విప్ పదవి లేకుండా ఒక సాధారణ వ్యక్తి అయితే తనకు అతడు చేసిన ద్రోహానికి ఇప్పటికే అరెస్ట్ అయి జైలులో ఉండేవాడని ఆ మహిళ పేర్కొంది. అరవ శ్రీధర్ ప్రస్తుతం పదవిలో ఉన్నాడు కాబట్టే ధైర్యంగా బయట తిరుగుతున్నాడని సంచలనం ఆరోపణలు గుప్పించింది. దీన్ని బట్టి చూస్తుంటే.. ఈ వ్యవహారంపై అందరూ కలిసి రాజకీయం చేస్తున్నట్లు అర్థం అవుతోందని తెలిపింది. అధికారాన్ని అడ్డం పెట్టుకుని.. ఈ వ్యవహారంలో రాజకీయం చేస్తోంది అరవ శ్రీధరేనని.. తాను ఎలాంటి రాజకీయాలు చేయట్లేదని బాధిత మహిళ స్పష్టం చేసింది. మరోవైపు.. జనసేన పార్టీ కూడా ఈ వ్యవహారాన్ని సీరియస్‌గా తీసుకుంది. ఈ ఘటనలో నిజానిజాలు తెలుసుకునేందుకు.. ఇటీవలే జనసేన పార్టీ ఒక త్రిసభ్య కమిటీని ఏర్పాటు చేయగా.. ఎమ్మెల్యే అరవ శ్రీధర్ ఆ కమిటీ ముందు హాజరై పూర్తి వివరాలు వెల్లడించారు. తన వద్ద ఉన్న ఆధారాలు అన్నింటినీ కమిటీకి అప్పగించానని.. ఈ వ్యవహారంలో పార్టీ హైకమాండ్ ఏ నిర్ణయం తీసుకున్నా దానికి తాను కట్టుబడి ఉంటానని అరవ శ్రీధర్ తేల్చి చెప్పారు. ఈ విషయం తమ పర్సనల్ విషయమని.. దీన్ని పార్టీకి గానీ, పవన్ కళ్యాణ్‌కు గానీ ఆపాదించి మాట్లాడవద్దని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు.

## అప్పన్న.. సుబ్బన్న ఒక్కటేనన్నా! ఎంపీగా సుబ్బారెడ్డి లెటర్‌హెడ్‌పై పీఏ చిన్నప్పన్న ఫోన్ నంబర్

**ఇదే నంబర్‌తో చిన్నప్పన్న 'వ్యవహారాలు'**
**నాడు వైవీ పీఏగా టీటీడీలో చక్రం**
**నెయ్యి టెండర్లలో కీలక పాత్ర**
**కమీషన్లు ఇవ్వకుంటే డెయిరీలు అవుట్**
**బేరాలకు ఓకే అన్నవాటికే కాంట్రాక్టులు**
**భారీగా ముడుపులు వసూలు**
**ఢిల్లీలో ఏపీభవన్ అధికారిగానూ చిన్నప్పన్న**
**అజేయ కల్లంరెడ్డి సిఫారసుతో పోస్టింగ్**
**కల్తీ నెయ్యి దందాలో ఖాతాలోకి 4.6 కోట్లు**
**పెద్దల అండదండలు లేకుంటే సాధ్యమా?**







**క్రైం కౌంటర్ న్యూస్ ఫిబ్రవరి 08 :** కదూరు చిన్నప్పన్న.. 2019-2024 వరకు తిరుమల తిరుపతి దేవస్థానం వ్యవహారాల్లో చక్రం తిప్పిన పెద్ద మనిషి. ఎక్కడో ఢిల్లీలో ఏపీ భవన్ స్పెషల్ లైజనింగ్ ఆఫీసర్ పోస్టులో ఉంటూ టీటీడీలో వ్యవహారాలను శాసించారు. తిరుమలకు నెయ్యి సరఫరా చేసిన కంపెనీల నుంచి ముక్కుపిండి కమీషన్లు వసూలు చేశారు. అటు ఢిల్లీలో ఎంపీల నివాసాల్లో, ఇటు టీటీడీ పరిధిలో కీలక భేటీలు జరిపి అంతా తానై వ్యవహారాలు చక్కదిద్దారు. ఏపీ భవన్‌లో లైజనింగ్ ఆఫీసర్‌గా ఉన్న చిన్నప్పన్నకు ఇదెలా సాధ్యపడింది? టీటీడీకి, ఆయనకు అసలు సంబంధం ఏంటి? టీటీడీలో ఆయన మాట ఎలా చెల్లుబాటైంది. చిన్నప్పన్న తన పీఏ కాదని సుబ్బారెడ్డి చెబుతున్నారు. కానీ ఆయన టీటీడీ చైర్మన్‌గా పని చేసినంతకాలం చిన్నప్పన్న పీఏగానే పనిచేశారని సీబీఐ సిట్ చెబుతోంది. వైవీ మాటలు వట్టి మాటలేనని నిర్ధారించే ఆధారాలు బయటకొచ్చాయి. చిన్నప్పన్న, సుబ్బన్న ఇద్దరూ ఒకటే అని తేలిపోయింది.

**వైవీ లెటర్‌హెడ్‌పై చిన్నప్పన్న నంబర్**

వైవీ ఎంపీగా తన లెటర్‌హెడ్‌పై ఒంగోలు ఆఫీసు అడ్రస్ ఇచ్చారు. కమ్యూనికేషన్ కోసం రెండు ఫోన్ నంబర్లు ఇవ్వగా, అందులో ఒక నంబర్ 9542419999. ఈ నంబరు చిన్నప్పన్నదే. 2019 తర్వాత కూడా అదే కమ్యూనికేషన్ కొనసాగింది. ఇదే నంబర్‌ను చిన్నప్పన్న ఉపయోగించి టీటీడీలో టెండర్లు వేసిన కంపెనీలు, సంస్థలతో సంప్రదింపులు, లావాదేవీలు జరిపారు. తిరుమలకు నెయ్యి(కల్తీ) టెండర్ల బాగోతంలో ఢిల్లీ, తిరుపతి, విజయవాడ వేదికగా ఆయన అనేక సమావేశాలు నిర్వహించారు. పలు కంపెనీల నుంచి అటు ఢిల్లీలో, ఇటు తిరుపతి వేదికగా కోట్ల రూపాయల ముడుపులు వసూలు చేశారు. సిట్ లెక్క ప్రకారం 4.6 కోట్ల రూపాయలు చిన్నప్పన్న ఖాతాలో పడ్డాయి. 2019 సెప్టెంబరు వరకే చిన్నప్పన్న తనతో పనిచేశారని, తర్వాత ఆయన ఢిల్లీ ఏపీభవన్‌లో లైజనింగ్ ఆఫీసర్‌గా పనిచేశారని, ఆయనతో తనకు ఏ సంబంధం లేదని వైవీ చెబుతున్నారు. అదే నిజమైతే.. 2019 అక్టోబరు నుంచి టీటీడీ వ్యవహారాల్లో చిన్నప్పన్న ఎందుకు వేలుపెట్టారు? చిన్నప్పన్న వైవీ పీఏగానే అందరికీ పరిచయయ్యారు. టీటీడీలోని నాటి కీలక అధికారులు, చివరకు కొనుగోలు విభాగం జనరల్ మేనేజర్ సహా ఇతర ఉన్నతాధికారులు, నిపుణులు చిన్నప్పన్న ఫోన్ నంబర్‌ను వైవీ పీఏగానే నమోదు చేసుకున్నారు. సీబీఐ సిట్ కూడా ఇదే విషయాన్ని నిర్ధారించినట్లు తెలిసింది.

**అజేయ కల్లంరెడ్డి సిఫారసు**

గత జగన్ ప్రభుత్వంలో టీటీడీ చైర్మన్‌గా వైవీ సుబ్బారెడ్డి పనిచేశారు. టీటీడీలో ఎలాగూ తనకు పీఏ, పీఎస్, ఇతర అధికారులు ఉంటారు కాబట్టి చిన్నప్పన్నను ఢిల్లీలో ఉంచి ఉపయోగించుకోవాలని వైవీ భావించినట్లుగానే పరిణామాలు జరిగాయి. అందుకే ఆయన్ను ఏపీ భవన్‌లో ప్రత్యేక లైజనింగ్ ఆఫీసర్‌గా నియమించినట్టు తెలుస్తోంది. ఇందుకు నాటి సీఎం జగన్ ముఖ్య సలహాదారు అయిన అజేయ కల్లంరెడ్డి తోడ్పాటు అందించారని స్పష్టమవుతోంది. చిన్నప్పన్నను ప్రత్యేక లైజనింగ్ అధికారిగా నియమించాలని సిఫారసు చేసింది ఆయనే. చిన్నప్పన్నను ఆ పదవిలో నియమిస్తూ గత ప్రభుత్వం 2019 అక్టోబరు 10న ఉత్తర్వులు(జీవో 2234) జారీ చేసింది. తొలుత మూడేళ్లు పోస్టింగ్ ఇచ్చారు. తర్వాత మరో రెండేళ్లు పొడిగిస్తూ 2022లో మరో ఉత్తర్వు (జీవో 2076) జారీ చేశారు. అంటే.. 2019 అక్టోబరు 10 నుంచి 2024 జూన్ 1 వరకు చిన్నప్పన్న ప్రత్యేక లైజనింగ్ అధికారిగా పనిచేశారు.

**అసలు లైజనింగ్ ఎవరికోసం?**

రెండో దఫా పోస్టింగ్‌లో కొనసాగించే సమయంలో.. 2022లో తనను ఏపీ భవన్ స్పెషల్ సెక్రటరీగా నియమించాలని చిన్నప్పన్న ప్రభుత్వాన్ని కోరారు. అది పెద్ద పోస్టు. కానీ ఆ పదవిలో నియమించలేదు. అయితే ఏపీ భవన్‌లో లైజనింగ్ చేయాల్సిన చిన్నప్పన్న ఎవరికోసం పనిచేశారన్నదే ఇక్కడ కీలకమైన ప్రశ్న. దీనికి సరైన సమాధానం సీబీఐ సిట్ చెబుతోంది. టీటీడీ చైర్మన్‌గా సుబ్బారెడ్డి నియమితులైనప్పటి నుంచి చిన్నప్పన్న ఆయన పీఏగానే వ్యవహరించారని తన తుది చార్జిషీట్‌లో అనేక చోట్ల స్పష్టం చేసినట్లు తెలిసింది. టీటీడీ పరిధిలోని అన్ని విభాగాల్లో చిన్నప్పన్న ఫోన్ నంబరు వైవీ పీఏగానే నమోదైందని సిట్ పేర్కొన్నట్లు సమాచారం. అదే హోదాలో చిన్నప్పన్న టీటీడీలోని కీలక విభాగాధిపతులు, నిపుణులు, ఇతర పెద్దలతో సంప్రదింపులు జరిపారని, తరచూ ఫోన్‌లో మాట్లాడారని సిట్ గుర్తించినట్లు తెలిసింది. భోలే బాబా డెయిరీ టీటీడీకి నెయ్యి సరఫరా చేయాలంటే.. తమకు కేజీకి రూ.25 చొప్పున కమీషన్ ఇవ్వాలని డిమాండ్ చేసింది చిన్నప్పన్నే.

**ఎంత గట్టి బంధమో?**

2022లో భోలే బాబా డెయిరీ కమీషన్ ఇచ్చేందుకు నిరాకరించిన తర్వాత దానిపై టీటీడీకి అనేక ఫిర్యాదులు వచ్చాయి. అందులో ఆకాశరామన్న ఫిర్యాదులు కూడా ఉన్నాయి. అందులో ఒక ఫిర్యాదు నాటి చైర్మన్ సుబ్బారెడ్డికి అందింది. ఆ ఫిర్యాదు మేరకు భోలే బాబా డెయిరీలో తనిఖీలు చేసి విచారణ చేయాలని సుబ్బారెడ్డి ఆదేశించారు. ఇందులో ఒక ట్విస్ట్ ఉంది. భోలే బాబా డెయిరీపై వచ్చిన ఒక ఆకాశరామన్న ఫిర్యాదును వైవీ సుబ్బారెడ్డికి అందించింది ఎవరంటే.. చిన్నప్పన్నే. సిట్ తన నివేదికలో ఈ విషయం పేర్కొంది. ఆ ఫిర్యాదు ఆధారంగా జరిగిన తనిఖీలు, అనంతర వ్యవహారాలకు చిన్నప్పన్న దిశానిర్దేశం చేశారని సిట్ స్పష్టంగా చెబుతోంది. తాము కోరినట్లుగా కమీషన్‌లు ఇవ్వని భోలే బాబా డెయిరీని కాంట్రాక్ట్ నుంచి తప్పించాలని, ఈ దిశగానే తనిఖీ రిపోర్టులు ఉండాలని టీటీడీ ప్రొక్యూర్‌మెంట్ జీఎంను చిన్నప్పన్న ఫోన్‌లో పదేపదే ఆదేశించారు. ఆ మేరకు జరిగిపోయింది. నాటి చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి ఆమోదం లేకుండానే ఇవన్నీ చేశారా? వైవీతో ఏ సంబంధం లేకుండా కేవలం ఏపీ భవన్ లైజనింగ్ అధికారి ఆదేశిస్తే టీటీ డీ అధికారులు నిర్ణయాలు తీసుకుంటారా?

**బేరాల తర్వాతే కాంట్రాక్టులు**

నెయ్యి సరఫరా కాంట్రాక్ట్ నుంచి భోలే బాబాను తప్పించాక కొత్తగా టెండర్లు ఏ కంపెనీతో వేయించాలన్న విషయంలో కూడా చిన్నప్పన్న పాత్ర ఉంది. పలు కంపెనీలను ఢిల్లీ ఏపీ భవన్, ఎంపీల నివాసాల వద్దకు పిలిపించి సమావేశాలు నిర్వహించారు. ఇదే కోవలో ప్రీమియర్ అగ్రి ఫుడ్స్ ఎండీ జగ్‌మోహన్ గుప్తాను పిలిచి మీటింగ్ జరిపారు. రూ.483 కోట్ల కాంట్రాక్ట్‌లో కేజీకి రూ.7 చొప్పున కమీషన్ ఇవ్వాలని బేరాలు జరిపారు. ఆ తర్వాతే ఆ కంపెనీకి కాంట్రాక్టు దక్కింది. పలు దఫాలుగా చిన్నప్పన్నకు ఆ కంపెనీ డబ్బులు ముట్టజెప్పింది. కాంట్రాక్టులు దక్కించుకున్న ఇతర కంపెనీలు కూడా ఇచ్చాయి.

# సినిమా



## ఏడు ఫ్లాప్‌ల తర్వాత నాగార్జునకు హిట్ ఇచ్చిన చిత్రం ఏదో తెలుసా.?

అక్కినేని నాగార్జున సూపర్ హిట్ చిత్రం 'ప్రెసిడెంట్ గారి పెళ్ళాం' వెనుక స్టోరీని రచయిత తోటపల్లి మధు గతంలో ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో వివరించారు. 90వ దశకం ఆరంభంలో తాను చాలా బిజీగా ఉన్న సమయంలో, చిరంజీవి కోసం ఒక గ్రామీణ నేపథ్యం కలిగిన విభిన్నమైన కథను సిద్ధం చేయాలనే ఆశ మధుకు ఉండేదట. అక్కినేని నాగేశ్వరరావు నటించిన మంచి రోజులు వచ్చాయి చిత్రం నుంచి ఒక ఔట్‌లైన్‌ను తీసుకొని, రెండవ భాగాన్ని పూర్తిగా మార్చి, కొత్త పాత్రలతో ఈ కథను తీర్చిదిద్దారు. మొదట ఈ కథను కోదండరామిరెడ్డికి వివరించగా, ఆయన దీనిని పెద్ద హీరోలకు కాకుండా చిన్న హీరోలకు సరిపోతుందని అభిప్రాయపడ్డారు.
కొంతకాలం తర్వాత నిర్మాత దొరస్వామిరాజు నుంచి పిలుపు వచ్చింది. నాగార్జున కోసం కథ చెప్పమని అడగగా, మధు వెంటనే అంగీకరించారు. విమాన ప్రయాణంలోనే దొరస్వామిరాజుకు కథా వివరించగా, ఆయనకు బాగా నచ్చింది. అప్పట్లో కథ చెప్పకముందే అడ్వాన్స్ తీసుకునే అలవాటు మధుకు ఉండగా, దొరస్వామిరాజు వెంటనే అడ్వాన్స్ ఇచ్చారు. హైదరాబాద్ చేరుకున్నాక, అన్నపూర్ణ స్టూడియోలో వెంకట్ అక్కినేని, దొరస్వామిరాజు, కోదండరామిరెడ్డిలకు కథను వివరించారు. మధు తన స్పాట్ ఇంప్రొవైజేషన్ నైపుణ్యంతో, డైలాగులతో సహా నాగార్జునకు 1 గంట 45 నిమిషాల పాటు కథను వివరించారు. నాగార్జున ఈ కథ విని ఎంతో హ్యాపీగా ఫీల్ అయ్యి, మధును కౌగిలించుకుని, ఈ సినిమా మాత్రమే కాదు, నా తదుపరి చిత్రాలకు కూడా మీరే రాయాలి అని కోరారు. అలాగే మద్రాసు నుంచి హైదరాబాద్ వచ్చేయమని పదేపదే చెప్పారు.
ఈ చిత్రంలో నాదముని అనే పాత్రను తాను సృష్టించినప్పుడు, ఆ పాత్రను కోట శ్రీనివాసరావు చేయాలనుకున్నట్లు మధు తెలిపారు. అయితే, నాగార్జున మాత్రం కోట కాదు.. తాను చేస్తే చాలా బాగుంటుంది అని మధును బలవంతం చేశారట. తనకున్న కమిట్‌మెంట్ల కారణంగా(ఏడాదికి 20 చిత్రాలు రాయాలి), మధు సున్నితంగా తిరస్కరించారు. ఈ చిత్రంలో చంద్రమోహన్ పాత్ర ప్రాధాన్యతను మధు నొక్కి చెప్పారు. ఈ సినిమా తీస్తే చంద్రమోహన్ కోసమే తీయాలి అని పట్టుబట్టి, కోదండరామిరెడ్డితో చంద్రమోహన్‌ను ఎంపిక చేయించారు. మా అమ్మ నాన్న పెరుమాళ్ళు, మా ముత్తాత నాగయ్య లాంటి డైలాగులు చంద్రమోహన్ చెబితేనే సహజంగా ఉంటాయని మధు వివరించారు.
దొరస్వామిరాజు తనకు మద్రాసులో పాండి బజార్‌లో ఫ్లాట్ కొనుక్కోవడానికి డబ్బు ఇచ్చిన కృతజ్ఞతతో మధు గుర్తు చేసుకున్నారు. ఈ చిత్రానికి కన్నడ రీమేక్ హక్కుల విషయంలో దొరస్వామిరాజు మధుకు అదనంగా రెండు లక్షలు చెల్లించి, హక్కులు తీసుకున్నారని, అయితే 1992లో కన్నడలో రీమేక్‌లు చేయకూడదని ఒక రూల్ ఉండటంతో రీమేక్ ఆగిపోయిందని మధు తెలిపారు. ఆ తర్వాత సాయిప్రకాశ్ అనే దర్శకుడు అడగగా, మధు హల్లి హీరో పేరుతో శివరాజ్ కుమార్ హీరోగా అదే కథను మార్చి కన్నడలో చేసి విజయం సాధించారు. దొరస్వామిరాజు డబ్బుకు ఆశపడకుండా, మీరు సొంతంగా చేసుకోండి అని చెప్పిన మంచితనానికి మధు ఎంతో రుణపడి ఉన్నారట. ప్రెసిడెంట్ గారి పెళ్ళాం అద్భుతమైన టీమ్ వర్క్‌తో రూపొందిన గొప్ప చిత్రమని తోటపల్లి మధు ఈ సందర్భంగా ప్రశంసించారు.





## ఉప్పు, జామకాయ కలిపి తింటున్నారా..?

విటమిన్ సి, ఫైబర్, యాంటీఆక్సిడెంట్లతో సమృద్ధిగా ఉన్న జామకాయ ప్రయోజనాలు దాని రుచిని మించి ఉంటాయి. దాని తీపి, ఉప్పగా ఉండే రుచితో జామ మీ రోగనిరోధక శక్తిని పెంచడం నుండి జీర్ణక్రియను మెరుగుపరచడం, మీ చర్మాన్ని మెరిసేలా చేయడం వరకు అనేక విధాలుగా మేలు చేస్తుంది. జామకాయలో ఆపిల్ కంటే 10 రెట్లు ఎక్కువ ప్రోటీన్, మూడు నారింజల కంటే ఎక్కువ విటమిన్ సి ఉంటుంది. చాలా మంది ఆరోగ్యకరమైన జామకాయలను ఉప్పుతో తింటారు. ఇలా తినటం సరైనదేనా..? దీని వల్ల శరీరంలో ఏం జరిగేది ఏంటో ఇక్కడ చూద్దాం...
జామకాయను ఉప్పుతో కలిపి తింటే ఏమవుతుంది?
జామకాయను ఉప్పుతో ముఖ్యంగా నల్ల ఉప్పు, లేదా రాతి ఉప్పుతో కలిపి తినడం వల్ల దాని ప్రయోజనాలు పెరుగుతాయి. ఇది జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. అదనపు విటమిన్ సిని అందిస్తుంది. రక్తంలో చక్కెరను నియంత్రించడంలో సహాయపడుతుంది. గుండె ఆరోగ్యానికి మద్దతు ఇస్తుంది. ఉప్పు జామ రుచిని పెంచడమే కాకుండా ఎలక్ట్రోలైట్లను సమతుల్యం చేస్తుంది. అయితే, మీకు అధిక రక్తపోటు ఉంటే, తక్కువ ఉప్పును వాడండి. జామపండును ఉప్పుతో తినడం వల్ల కలిగే ప్రయోజనాలేంటో ఇక్కడ చూద్దాం.. 1. జీర్ణక్రియ మెరుగుపడుతుంది–
జామకాయలో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది నల్ల ఉప్పుతో కలిపితే మలబద్ధకం, ఆమ్లత్వం, ఉబ్బరం నుండి ఉపశమనం కలిగిస్తుంది. కాబట్టి, కడుపు సమస్యలను తగ్గించడానికి, మీరు ఖచ్చితంగా జామకాయను నల్ల ఉప్పుతో తినాలి.
2. రోగనిరోధక శక్తిని పెంచుతుంది–
జామపండ్లలో నారింజ కంటే ఎక్కువ విటమిన్ సి ఉంటుంది. ఇది రోగనిరోధక శక్తిని బలపరుస్తుంది. ఉప్పు ద్రవ సమతుల్యతకు కూడా సహాయపడుతుంది. ఇది రోగనిరోధక శక్తికి గొప్ప కలయికగా మారుతుంది.
3. గుండె ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకోండి–
జామపండ్లలోని యాంటీఆక్సిడెంట్లు, ఫైబర్ చెడు కొలెస్ట్రాల్ (ఒణూ), రక్తపోటును తగ్గించడంలో సహాయపడతాయి. ఉప్పు ఎలక్ట్రోలైట్ సమతుల్యతకు సహాయపడుతుంది.
4. రక్తంలో చక్కెర నియంత్రణ–
జామపండ్లలోని ఫైబర్, తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ రక్తంలో చక్కెరను నియంత్రించడంలో సహాయపడతాయి. జామపండ్లకు ఉప్పు వేసుకోవడం వల్ల అదనపు రుచితో పాటు అనే ప్రయోజనాలను పొందవచ్చు.
5. బరువు నియంత్రణలో సహాయపడుతుంది–
ఉప్పు జామ రుచిని పెంచుతుంది. జామలోని ఫైబర్ మీకు కడుపు నిండిన అనుభూతిని కలిగిస్తుంది. ఇది బరువు నియంత్రణకు సహాయపడుతుంది.



## మీ శరీరంలో అద్భుతాలు చేసే మ్యాజిక్..

మనం ప్రతిరోజూ వంటల్లో రుచి కోసం, సువాసన కోసం కరివేపాకును వాడుతుంటాం. చాలామంది తింటున్నప్పుడు దాన్ని తీసి పక్కన పడేస్తారు. కానీ కరివేపాకు కేవలం ఒక మసాలా దినుసు మాత్రమే కాదు.. అది ఒక అద్భుతమైన నేచురల్ హెల్త్ టానిక్ అని ప్రముఖ యోగా గురువు డాక్టర్ హంస యోగేంద్ర వివరిస్తున్నారు. కేవలం 14 రోజుల పాటు క్రమం తప్పకుండా కరివేపాకును తీసుకుంటే శరీరంలో విప్లవాత్మక మార్పులు వస్తాయని ఆమె స్పష్టం చేశారు.
కరివేపాకులో ఏముంది?
ఆయుర్వేదం ప్రకారం కరివేపాకు జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. ఇందులో.. విటమిన్లు ూ, దీ, జ, జు లతో పాటు ఐరన్, కాల్షియం పుష్కలంగా ఉంటాయి. యాంటీఆక్సిడెంట్లు, ఫైబర్ అధికంగా ఉండటం వల్ల ఇది డయాబెటిస్ నిరోధక, గుండె రక్షణ లక్షణాలను కలిగి ఉంటుంది.
14 రోజుల ప్రయాణం -- శరీరంలో కలిగే మార్పులు
జీర్ణ వ్యవస్థకు పునరుజ్జీవం
కరివేపాకు జీర్ణ ఎంజైమ్‌లను యాక్టివ్ చేస్తుంది. దీనివల్ల గ్యాస్, కడుపు ఉబ్బరం, అజీర్ణం, మలబద్ధకం వంటి సమస్యలు 14 రోజుల్లో క్రమంగా తగ్గుముఖం పడతాయి.
యవ్వనాన్ని కాపాడుతుంది
ఇందులోని యాంటీఆక్సిడెంట్లు శరీరంలోని ఫ్రీ రాడికల్స్‌ను తటస్థీకరిస్తాయి. ఇది కణాల క్షీణతను అడ్డుకుని, వృద్ధాప్య ప్రక్రియను నెమ్మదింపజేస్తుంది.
జుట్టు -- చర్మ సౌందర్యం
కరివేపాకులో ఉండే బీటా–కెరోటిన్, ప్రోటీన్లు జుట్టు కుదుళ్లను బలోపేతం చేస్తాయి. జుట్టు రాలడం తగ్గడమే కాకుండా, చర్మానికి సహజమైన మెరుపు వస్తుంది.
షుగర్ కొలెస్ట్రాల్ నియంత్రణ
కరివేపాకు ఇన్సులిన్ కార్యకలాపాలను మెరుగుపరిచి రక్తంలో చక్కెర స్థాయిలను సమతుల్యం చేస్తుంది. అలాగే చెడు కొలెస్ట్రాల్, ట్రైగ్లిజరైడ్‌లను తగ్గించి గుండెను ఆరోగ్యంగా ఉంచుతుంది.
ఎలా తీసుకోవాలి?
డాక్టర్ హంసాజీ సూచనల ప్రకారం.. ఉదయాన్నే 4–5 తాజా కరివేపాకులను నమిలి గోరువెచ్చని నీరు తాగాలి. మజ్జిగలో కరివేపాకు కలిపి తీసుకోవడం వల్ల చలవ చేస్తుంది. ఆహారంలో కరివేపాకు పొడి లేదా చట్నీ రూపంలో చేర్చుకోవచ్చు.

## తొలుత వద్దన్నారని హాలీడే ప్లాన్.. కట్‌చేస్తే..

తొలుత సెలెక్టర్లు వద్దనుకున్నారు. దీంతో జర్మనీలో దీర్ఘకాలిక సెలవులు గడిపేందుకు ప్లాన్ చేసుకున్నాడు. అలాగే స్పెయిన్‌కు వెళ్లి రియల్ మాడ్రిడ్ మ్యాచ్ చూడ్డానికి కూడా ప్లాన్ చేసుకున్నాడు. హైదరాబాద్‌లో ఉన్న తన స్నేహితులకు ఈ ప్లాన్ గురించి తెలిపాడు. అయితే, ఈలోపే భారత జట్టు ట్రైనర్ అడ్రియన్ లె రూక్స్ నుంచి కాల్ వచ్చింది. తనను డిస్టర్బ్ చేయవద్దని, నేను భారీగా ప్లాన్ చేసుకున్నాను అని కూడా చెప్పాడు. కానీ, శుక్రవారం రాత్రి వరకు ముంబైకి రావాల్సిన అవసరం ఏంటో చెప్పాడు. భారత జట్టు నుంచి పిలుపు రావడంతో.. తన టూర్ ప్లాన్ మొత్తం క్యాన్సిల్ చేసుకున్నాడు. వెంటనే దేశం తరపున తన బాధ్యతను నెరవేర్చేందుకు ముంబై వెళ్లాడు. వెంటనే టీమిండియా ప్లేయింగ్ 11లో పేరు చూసి షాకయ్యాడు. ఆ వెంటనే అంటే, 24 గంటల లోపే, అమెరికా జట్టుతో జరిగిన కఠినమైన మ్యాచ్‌లో భారత్ విజయం సాధించడంలో హీరోగా మారి ప్రస్తుతం హాట్ టాపిక్ గా మారిపోయాడు మన హైదరాబాదీ పేసర్ సిరాజ్. 24 గంటల్లో తన ప్లాన్ ఎలా మారిపోయిందో గుర్తు చేసుకుని షాక్ అయ్యాడు సిరాజ్. ఈ క్రమంలో ఫ్యాన్స్ కూడా తెగ సంబరపడిపోతూ కామెంట్స్ చేస్తున్నారు. ఈ క్రమంలో అసలేం జరిగిందో సిరాజ్ చెప్పుకొచ్చాడు.రెడీ అవ్వు.. బ్యాగ్ సర్దుకో అంటూ కాల్..
ఆయన మాటల్లోనే.. "అప్పుడే సడెన్‌గా సూర్య భాయ్ (కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్) నాకు కాల్ చేశాడు. 'రెడీ అవ్వు, బ్యాగ్ సర్దుకో, వచ్చేయి' అన్నాడు. నేను 'సూర్య భాయ్, జోక్ చేయొద్దు, ఇది జరగదు' అన్నాను. ఆయన 'నిజం చెబుతున్నాను, రెడీ అవ్వు' అన్నాడు. ఫోన్ పెట్టిన వెంటనే నేషనల్ సెలెక్టర్ (ప్రజ్ఞాన్) ఓజా నుంచి కాల్ వచ్చింది. అలా ఒక్కసారిగా షాకింగ్ న్యూస్ తెలిసింది" అంటూ సిరాజ్ తెలిపాడు.
దేవుడు రాసిన విధి..
గాయపడిన హర్షిత్ రాణా స్థానంలో భారత జట్టులో చేరేందుకు మహ్మద్ సిరాజ్‌కు బ్యాగులు సర్దుకుని వెంటనే ముంబైకి ఫ్లైట్ ఎక్కేందుకు చాలా తక్కువ సమయం మాత్రమే దొరికింది. "దేవుడు రాసిన విధిని ఎవరూ మార్చలేరు. నేను వచ్చాను, మ్యాచ్ ఆడాను -- అన్నీ ముందే రాసి ఉన్నాయి. దేవుడు గొప్పవాడు. దాని మించినది ఎవరూ చేయలేరు" అంటూ సిరాజ్ చెప్పుకొచ్చాడు.




## వడ్డీతో సహా ఇచ్చిపడేశారుగా..

ఎట్టకేలకు న్యూజిలాండ్ 2024 ప్రపంచ కప్‌లో తమ ఓటమికి ప్రతీకారం తీర్చుకుంది. అఫ్గానిస్తాన్ రెండేళ్ల క్రితం 2024 టీ20 ప్రపంచ కప్ లో న్యూజిలాండ్ జట్టును 75 పరుగులకే కట్టడి చేసింది. దీంతో 84 పరుగుల తేడాతో కివీస్ పై ఘన విజయం సాధించింది. 2026 టీ20 ప్రపంచకప్ లో గ్రూప్ డీలో భాగంగా జరిగిన మ్యాచ్ లో టిమ్ సీఫెర్ట్, గ్లెన్ ఫిలిప్స్ ల అద్భుతమైన ఇన్నింగ్స్ తో ప్రతీకారం తీర్చుకుంది. 5 వికెట్ల తేడాతో అఫ్గానిస్తాన్ జట్టును మట్టికరిపించి విజయంతో న్యూజిలాండ్ ఈ టోర్నీని మొదలుపెట్టింది. ఈ మ్యాచ్ లో తొలుత బ్యాటింగ్ చేసిన ఆఫ్ఘాన్ జట్టు 183 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించింది. అనంతరం న్యూజిలాండ్ జట్టు 17.5 ఓవర్లలో 5 వికెట్ల నష్టపోయి ఈ లక్ష్యాన్ని చేరుకుంది.
ఓపెనర్ టిమ్ సీఫెర్ట్ 42 బంతుల్లో 65 పరుగులు చేశాడు. గ్లెన్ ఫిలిప్స్ 42 పరుగులు జోడించగా, మార్క్ చాప్మన్ 17 బంతుల్లో 28 పరుగులు చేశాడు. డారిల్ మిచెల్ 14 బంతుల్లో 25 పరుగులు, కెప్టెన్ మిచెల్ సాంట్నర్ 8 బంతుల్లో 17 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. ఫిన్ అలెన్ ఒక పరుగుకు ఔటయ్యాడు. రాచిన్ రవీంద్ర గోల్డెన్ డక్‌గా ఔటయ్యాడు.
గుల్బాదిన్ నయీబ్ హాఫ్ సెంచరీ..
ఆఫ్ఘాన్ తరపున గుల్బాదిన్ నాయిబ్ హాఫ్ సెంచరీ చేశాడు. దీంతో ఆఫ్ఘాన్ 6 వికెట్లకు 182 పరుగులు చేసింది. గుల్బాదిన్ (63 పరుగులు, 35 బంతులు), సెదికుల్లా అటల్ (29 పరుగులు, 24 బంతులు) మూడో వికెట్‌కు 51 బంతుల్లో 79 పరుగులు జోడించారు. కానీ, నెమ్మదిగా ఉన్న పిచ్‌పై పరుగులు సాధించడం కష్టంగా అనిపించింది. ఫెర్గూసన్ ఆరో ఓవర్ చివరి బంతికి గ్లెన్ ఫిలిప్స్‌కు క్యాచ్ ఇచ్చి ఓపెనర్ ఇబ్రహీం జాద్రాన్ (10)ను ఔట్ చేశాడు. గుల్బాదిన్ 29 బంతుల్లో తన అర్ధ సెంచరీని చేరుకున్నాడు. ఫాస్ట్ బౌలర్ జాకబ్ డఫీ బౌలింగ్‌లో అతను రెండు సిక్సర్లు, ఒక ఫోర్ బాదాడు. గుల్బాదిన్, దర్వేష్ రసూలి (20 పరుగులు, 13 బంతులు) 17 బంతుల్లో 33 పరుగులు జోడించి ఆఫ్ఘనిస్తాన్ స్కోరును 150 దాటించారు. ఆ తర్వాత 18వ ఓవర్లో పార్ట్ టైమ్ స్పిన్నర్ రచిన్ రవీంద్ర బౌలింగ్‌లో గుల్బాదిన్ కీపర్‌కు క్యాచ్ ఇచ్చి పెవిలియన్ చేరాడు. ఇది చివరి ఓవర్లలో ఆఫ్ఘనిస్తాన్ రన్ రేట్‌ను ప్రభావితం చేసింది. అజ్మతుల్లా ఉమర్జాయ్ (14) రెండు సిక్సర్లు కొట్టి జట్టు స్కోరును 180 దాటించాడు.




Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006. Published by Katikala Vara Prasad. at H.No. 1-94, Nekunampuram, Pokur, Prakasam, Andhra Pradesh - 523113. Editor. Katikala Vara Prasad. RNI- 2015/62250, Reg No: APTEL/25/A2843. Ph:9849707349 email:kvp6858@gmail.com